# వరద బాధితులకు అండగా
# ఇండోకేర్ హాస్పిటల్



వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి

మున్నేరు వరదకు ఇండ్లు మునిగిపోయి తీవ్రంగా నష్టపోయిన ఖమ్మంలోని మున్నేరు ప్రభావిత ప్రాంతాల్లో తమ వంతుగా సాయం చేసేందుకు గాను మానవతావాదులు కదిలి వస్తున్నారు. ఇప్పటికే ఎన్నో స్వచ్ఛంద సంస్థలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు తమకు తోచిన విధంగా ఆర్థికంగా చేయూతనిస్తుండగా మరికొందరు వరద బాధితులకు అన్నదానం చేసి ఆదుకుంటున్నారు. ఈ క్రమంలోనే ఖమ్మం నగరానికి చెందిన ఇండోకేర్ హాస్పిటల్ యాజమాన్యం, వైద్యులు మున్నేరు వరద బాధితులకు బుధవారం అన్నదానం చేసి ఆదుకున్నారు. ఈ సందర్భంగా ఇండోకేర్ హాస్పిటల్ చాతీ వైద్య నిపుణులు డా.ఫయాజ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎస్కే రషీద్, మేనేజ్‌మెంట్ ఎస్కే అబ్దుల్ ఖయ్యూం, మార్కెటింగ్ మేనేజర్ పృథ్వి, హాస్పిటల్ సిబ్బంది అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా.ఫయాజ్, కాంగ్రెస్ నాయకులు ఎస్కే రషీద్, మేనేజ్ మెంట్ ఎస్కే ఖయ్యూం మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాలో గతంలో ఎన్నడూ కనీవినీ ఎరుగని రీతిలో వరదలు వచ్చి ప్రజలు సర్వస్వం కోల్పోయారని అన్నారు. ఇలాంటి కష్టకాలంలో మానవతావాదులు అంతా సాయం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. సమాజంలో మన వంతుగా సాయం చేసి ఆపదలో ఉన్న వారికి అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే అనేక మంది తమ వంతుగా ఖమ్మం మున్నేరు బాధితులకు అండగా నిలుస్తున్నారని అన్నారు. ఆపదలో ఉన్న వేళ అండగా నిలుస్తున్న ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుదామని వారు అన్నారు. అందుకే తమ వంతుగా ఖమ్మం నగరంలోని మున్నేరు ప్రాంతంలో వరదలకు సర్వం కోల్పోయిన వరద బాధితులకు అండగా నిలిచేందుకు ఇండోకేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో అన్నదానం చేసినట్టు వారు తెలిపారు. ఇంకా మరింత మంది తమ వంతుగా సాయం చేసేందుకు ముందుకు రావాలని డా.ఫయాజ్, ఎస్కే రషీద్, ఎస్కే ఖయ్యూం తెలిపారు.







# వరద బాధితులకు
# 'శ్రీదివ్య డయాగ్నోస్టిక్ సెంటర్' చేయూత



**వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి**

ఖమ్మం మున్నేరు వరద తాకిడికి సర్వం కోల్పోయిన బాధితులకు ఖమ్మంలోని ప్రముఖ డయాగ్నోస్టిక్ సెంటర్‌గా పేరున్న శ్రీ దివ్య డయాగ్నస్టిక్ సెంటర్ అధినేత డా.టి.వాసుదేవ్ తన వంతుగా వరదబాధితులకు అండగా నిలిచేందుకు ముందుకు వచ్చారు. గత చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ముంచెత్తిన మున్నేరు వరదల్లో ఆస్తి నష్టం జరిగి తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న వరదబాధితులకు తమ శ్రీ దివ్య డయాగ్నోస్టిక్ సెంటర్‌లో ఒక నెల రోజుల పాటుగా ఉచితంగా అల్ట్రా సౌండ్, ల్యాబ్ పరీక్షలు ఉచితంగానే చేస్తామని వరద బాధిత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డా. వాసుదేవ్ బుధవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. శ్రీదివ్య డయాగ్నోసిగ్ మెయిన్ ల్యాబ్‌లో ఈ సౌకర్యం ఏర్పాటు చేసినట్టు ఆయన వెల్లడించారు. బాధితులు తమ వెంట ఏదైనా అడ్రస్ ప్రూఫ్, హార్డ్, సాఫ్ట్ కాపీని తీసుకుని శ్రీదివ్య డయాగ్నోస్టిక్ మెయిన్ ల్యాబ్ వద్ద ఈ సౌకర్యం అందుకోవాలని డా.టి. వాసుదేవ్ వెల్లడించారు. నెలరోజుల పాటు ఈసేవలు ఉచితంగా అందు బాటులో ఉంటాయని ఆయన వెల్లడించారు.